RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 48 | ఆదివారం 14 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు బ్రేక్.. భద్రతా అనుమతులపై కేంద్రం సమీక్ష

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కి సంబంధించిన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి భారత్‌లో మరింత సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. సంస్థకు అవసరమైన తుది భద్రతా అనుమతులను కేంద్ర హోంశాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో భారత్‌లో స్టార్‌లింక్ కమర్షియల్ సేవల ప్రారంభంపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్ వినియోగంపై వచ్చిన నివేదికలు భారత భద్రతా సంస్థల్లో ఆందోళనకు కారణమయ్యాయి.

2



## అస్సాంలో కూలిన ఐఏఎఫ్ ఏఎన్-32 విమానం.. ఐదుగురి మృతి

అస్సాంలోని జోర్హాట్ రౌరియా విమానాశ్రయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ సహా ఐదుగురు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఎగువ అస్సాంలోని వ్యూహాత్మకంగా ముఖ్యమైన వైమానిక స్థావరం సమీపంలో ఈ ప్రమాదంలో జరిగినట్టు అధికారులు భావించారు. విమానాన్ని ల్యాండ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

2



2

## స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!

తృణమూల్ కాంగ్రెస్(ఏవీజ)లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు.



### వారం రోజుల విదేశీ పర్యటనకు

# బయల్దేరిన ప్రధాని మోదీ..

- ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ
- ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం
- ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశం
- పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయి
- గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది’

వివరాలు 2లో..

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ



ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్

## కేసులో కీలక పరిణామం..



2

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ వేగవంతం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను ఈరోజు(శనివారం) అధికారులు రికార్డ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విషయాన్ని పోలీసులు దర్యాప్తులో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ మేరకు సిట్ బృందం ఆయన నివాసానికి వెళ్లి వివరణ తీసుకుని స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది.



2

## అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు

తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి.

### మీనాక్షి నటరాజన్‌పై

## ఎలాంటి కేసు లేదు



2

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.

### వీబీజీ రాంజీ స్కీంపై

## కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం :మంత్రి సీతక్క

2



కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు.

2



## పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ అవార్డు

### ‘సర్’ పేరుతో అసలైన ఓట్లను

## తొలగిస్తే ఊరుకోం.. కేటీఆర్ వార్నింగ్

**రాజన్న సిరిసిల్ల,**

తెలంగాణలో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ‘సర్’ ప్రక్రియను బీఆర్‌ఎస్ సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (శనివారం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్‌లాగా దొంగ ఓట్లతో గెలవాలని తాము అనుకోమని కేటీఆర్ తేల్చిచెప్పారు. రైతుభరోసా వేయకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ రైతన్నలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. 420 హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించారని ఎద్దేవా చేశారు. ‘సర్’ పేరుతో దొంగ ఓట్లతో అసలైన ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.



# భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు బ్రేక్.. భద్రతా అనుమతులపై కేంద్రం సమీక్ష

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కి సంబంధించిన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి భారత్‌లో మరింత సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. సంస్థకు అవసరమైన తుది భద్రతా అనుమతులను కేంద్ర హోంశాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో భారత్‌లో స్టార్‌లింక్ కమర్షియల్ సేవల ప్రారంభంపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్ వినియోగంపై వచ్చిన నివేదికలు భారత భద్రతా సంస్థల్లో ఆందోళనకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో దేశ భద్రత, సార్వభౌమాధికారం, నిఘా వ్యవస్థల పరిరక్షణకు సంబంధించి స్టార్‌లింక్ పూర్తిస్థాయిలో భారత నిబంధనలకు కట్టుబడి ఉంటుందా అనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ముఖ్యంగా విదేశీ ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం వల్ల సేవల నిర్వహణలో మార్పులు వస్తే, భారత ప్రభుత్వానికి అవసరమైన నియంత్రణ, పర్యవేక్షణ అధికారాలు ఉంటాయా అనే అంశాలపై అధికారులు సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. అయితే, ఇరాన్‌కు సంబంధించిన వివాదాలపై వస్తున్న వార్తలను స్టార్‌లింక్ ప్రతినిధి లారెన్ డ్రేయర్ ఖండించారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. భారత్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'బెస్పోక్ డిప్లాయ్‌మెంట్ మోడల్' సిద్ధం చేశామని, భారత భద్రతా అవసరాలకు అనుగుణంగా సేవలను అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భద్రతా అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో శాటిలైట్ స్పెక్ట్రమ్ ధరల నిర్ణయానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ ప్రక్రియ కూడా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీనిని శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో కీలక అంశంగా భావిస్తున్నారు. ఏడాది క్రితమే '+వీూజూ' లైసెన్స్ వచ్చినా.. కమర్షియల్ సేవల కోసం ఇంకా వేచిచూడాల్సిందేనని అధికారులు తెలిపారు. దీంతో వినియోగదారులు, టెలికాం రంగం ఎదురుచూస్తున్న స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# అస్సాంలో కూలిన ఐఏఎఫ్ ఏఎన్-32 విమానం.. ఐదుగురి మృతి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అస్సాంలోని జోర్హాట్ రౌరియా విమానాశ్రయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ సహా ఐదుగురు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఎగువ అస్సాంలోని వ్యూహాత్మకంగా ముఖ్యమైన వైమానిక స్థావరం సమీపంలో ఈ ప్రమాదంలో జరిగినట్టు అధికారులు భావించారు. విమానాన్ని ల్యాండ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం అనంతరం విమానంలో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి దట్టమైన పొగలు ఎగసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న రక్షణ సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఏఎన్-32 గురించి.. ఇది 1980లలో అభివృద్ధి చేసిన సోవియట్ కాలంనాటి డబుల్ ఇంజిన్ టర్బోప్రాప్ రవాణా విమానం. ప్రస్తుతం భారత వైమానిక దళంలో సుమారు 105 ఏఎన్-32 విమానాలు సేవలందిస్తున్నాయి. వీటిలో 35 విమానాలను ఉక్రెయిన్‌కు చెందిన సంస్థ ద్వారా ఆధునికీకరించగా, మిగిలిన వాటిని దేశీయంగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అయితే.. ఈ విమానాలు పాతబడుతుండటంతో వీటి స్థానంలో కొత్తవాటిని సమకూర్చుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భారత వైమానిక దళం(×ూఖీ) కోసం అలాంటి విమానాలను సుమారు 60 వరకు కొనుగోలు చేసే అవకాశముంది. దీనికి రక్షణ సేకరణ మండలి(ణూజ), భద్రతా కేబినెట్ కమిటీ(జజూ)ల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

# స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్(ువీజ)లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. టీఎంసీ లోక్‌సభ సభ్యుల్లో తమకు మూడో వంతు మద్దతుందని వాదిస్తున్న తిరుగుబాటు వర్గం.. తమ బృందాన్నే అసలైన టీఎంసీగా గుర్తించాలని సభాపతిని కోరనున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఎన్‌డీఏకు మద్దతిచ్చే అవకాశాలపైనా చర్చలు జోరందుకున్నాయి. అయితే.. తిరుగుబాటు ఎంపీల వాదనకు చట్టపరమైన బలం లేదని పలువురు టీఎంసీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం కూడా ఈ వాదన సరైంది కాదన్నారు. 91వ రాజ్యాంగ సవరణ ప్రకారం, శాసనసభ లేదా పార్లమెంటులో విడిపోతూ ప్రత్యేక వర్గంగా ఏర్పడి గుర్తింపు పొందే అవకాశం లేదని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యులు మరో రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడే అనర్హత నుంచి రక్షణ లభిస్తుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై టీఎంసీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తిరుగుబాటు ఎంపీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై కీలక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి కొత్త సవాలుగా మారాయి.

# అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు

కోల్‌కతా: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

### సీఐడీ నోటీసు

దీనికి ముందు శుక్రవారంనాడు అభిషేక్ బెనర్జీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీఐడీ టీమ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం కేసును సీఐడీకి అప్పగించారు.

# వారం రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ..

### ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ

### ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం

### ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశం

### పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయి

### గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది'

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు. ఈ భేటీలో ఇరు దేశాధినేతలు పలు ప్రధాన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ పర్యటన అనంతరం.. స్లోవేకియాలో పర్యటించనున్నారు ప్రధాని మోదీ. 1993లో ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఓ భారత ప్రధానమంత్రి అక్కడ పర్యటించడమిదే తొలిసారి కావడం విశేషం. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధాని రాబర్ట్ ఫికోలను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. పెరుగుతున్న ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఎవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో భారత్ పాల్గొనడాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. వరుసగా ఎనిమిదో సారి ఆహ్వానం అందడం గొప్ప అవకాశంగా భావించారు. దీంతో భారత్‌పై దాని అంతర్జాతీయ భాగస్వాములు ఉంచిన విశ్వాసం, ప్రపంచవ్యాప్తంగా భారత్ విస్తరిస్తున్న ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. 'జీ7లో భారత్ తన వాదనను మాత్రమే వినిపించదు. గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది' అని చెప్పుకొచ్చారు మోదీ.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### మంత్రి తుమ్మల స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన సిట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ వేగవంతం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను ఈరోజు(శనివారం) అధికారులు రికార్డ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విషయాన్ని పోలీసులు దర్యాప్తులో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ మేరకు సిట్ బృందం ఆయన నివాసానికి వెళ్లి వివరణ తీసుకుని స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై జరుగుతున్న విచారణలో ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై సిట్ అధికారులు విస్తృతంగా ఆధారాలు సేకరిస్తున్నారు. అదే సమయంలో ఈ కేసులో మరికొంతమంది కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేశారు. ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్‌లకు సిట్ అధికారులు నోటీసులు పంపించారు. ఈరోజు విచారణకు హాజరుకావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం పాత్రపై కూడా విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే పలు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటాతో తదితర వివరాలను సిట్ అధికారులు సేకరిస్తున్నారు. ఈ కేసు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో మరికొంతమంది కీలక వ్యక్తుల విచారణ జరిగే అవకాశం ఉందని సిట్ అధికారులు తెలిపారు.

# మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు లేదు: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నారని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.




# వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క (ువశ్రీఖఅస్త్రుఖు వీఱఅఅర్‌వతీ ూవవ్‌ష్ఠుఎుఖ) పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఈరోజు (శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

### కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదు..పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ అవార్డు

హైదరాబాద్,

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




మన వెనకాలే మొరిగే ప్రతి కుక్కకు మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మన విజయమే వారికి సమాధానం చెప్పాలి."
-- డా. రేఖ బోయలపల్లి
తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షరాలు




కాలం మారొచ్చు...
పరిస్థితులు మారొచ్చు
కానీ ప్రజల గుండెల్లో పెద్దలు గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు మా సార్ కుందూరు జానారెడ్డి గారి
స్థానం మాత్రం మారదు

## సొమ్మొకడిది -- సోకొకడిది" అనే సామెతను అక్షరాలా నిజం చేస్తున్నారు

సొమ్ము కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే, అభివృద్ధి పనులు హైడ్రా ద్వారా జరుగుతుంటే నాచారం, ఉప్పల్ నియోజకవర్గం ఇతర రాజకీయ పార్టీల నాయకులు మాత్రం తామే తెచ్చినట్టు, తామే చేయించినట్టు నిస్సిగ్గుగా సంకలు గుద్దుకుంటున్నారు
"నాకంటే వీళ్లే ఎక్కువ రంగులు మారుస్తున్నారు" అని ఊసరవెల్లి కూడా అనుకునే పరిస్థితి వచ్చింది
నిన్న హైడ్రా రద్దు చేయాలని మాట్లాడి, ఈరోజు హైడ్రా చేస్తున్న పనులకు సంబరాలు చేసుకోవడం రాజకీయ అవకాశవాదానికి పరాకాష్ట
ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.. అభివృద్ధి ఎవరు చేస్తున్నారు, క్రెడిట్ ఎవరు తీసుకుంటున్నారు అన్నది వారికి బాగా తెలుసులి
మామిడాల సంతోష్ రెడ్డి
మాజీ సైనికుడులి
కాంగ్రెస్ పార్టీ నాయకుడు
ఉమ్మడి నాచారం డివిజన్
జై హింద్
జై కాంగ్రెస్
జై తెలంగాణ




## ఎంవీఐ వీరేందర్ నాయక్ కు ఘన సన్మానం



మిర్యాలగూడ డివిజన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా వికారాబాద్ జిల్లా పరిగి నుండి మిర్యాలగూడకు బదిలీపై వచ్చిన బి.వీరేందర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం,బంజారా సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎంవీఐ కార్యాలయంలో శాలువ,బంజారా ఉద్యోగుల సంఘం డైరీ అందజేసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ లైసెన్స్ కోసం వచ్చే వారికి సత్వరం పని అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిట్నెస్ లేని స్కూల్ బస్సులు,వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు ఆడావత్ జైత్రం నాయక్,మహేందర్ నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాతృనాయక్,రవీందర్ నాయక్,బన్సీలాల్, పాల్గొన్నారు.





అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ గారు మరియు చేనేత కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ గారు పద్మశాలి కార్పొరేషన్ మరియు చేనేత కార్పొరేషన్ ల గురించి శ్రీమతి సురేఖ మేడమ్ గారితో చర్చించడం జరిగింది.

మన ప్రియతమా నాయకులు నకిరేకల్ అభివృద్ధి ప్రధాత ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నగారికి కంటికి రెప్పలా కాపాడే అంగరక్షకుడు ఆత్మీయుడు గోర్ల లక్ష్మణ్ యాదవ్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు






**ఈనెల 17న కనగల్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు హాజరుకానున్న బహిరంగ సభ స్థలాన్ని,హ్యాం రోడ్ల పైలాన్,హెలీప్యాడ్ స్థలాల ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..**

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ,రాష్ట్రంలో రూ.14,000 కోట్ల వ్యయంతో హ్యాం పద్ధతిలో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కనగల్ మండలం నుంచి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు..రాష్ట్రవ్యాప్తంగా 34 ప్యాకేజీలుగా 6,300 కిలోమీటర్ల రహదారులను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ రవాణా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు.. మెరుగైన రహదారులు పరిశ్రమల అభివృద్ధికి,వ్యవసాయ పురోగతికి,రోడ్డు భద్రతకు దోహదపడతాయని పేర్కొన్నారు.
లక్ష మందికి పైగా ప్రజలు హాజరుకానున్న ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ,సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..




## రాబోయే ఐదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ 13(అన్వేషనేత్రం):**



రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



స్నేహం అంటే హృదయాల కలయిక కష్టసుఖాల్లో తోడు నిలిచే సహచరిక మాటల కన్నా మనసే చెప్పే భావం జీవితంలో ముద్దాయిన నిత్య స్నేహం నీలో నీవు లేకున్నా మేము నలుగురం నీకు ఉన్నామని చెప్పేదే స్నేహం ఫలితాన్ని ఆశించకుండా తోడబుట్టిన వారితో కూడా చెప్పుకోలేని కష్టసుఖాలను పంచుకునే అద్భుతమైన వరం స్నేహం. పెద్దగాని సోమన్న




కేంద్ర ప్రభుత్వ, విద్యా వ్యతిరేక విధానాలు, పేపర్ లేకేజీలను నిరసిస్తూ... హైదరాబాద్ లో విద్యార్థి బచావో ఆందోళన -- ఛలో లోక్ భవన్" కార్యక్రమం నిర్వహించటం జరిగినది
నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు
ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని వల నిరసనని తెలియజేయటం జరిగినది
ఈ కార్యకరమంలో చీూఖ× జాతీయ అధ్యక్షులు, శ్రీ వినోద్ జాఖర్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్, చీూఖ× రాష్ట్ర, అధ్యక్షుడు వెంకట్ స్వామి , రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు
మేడ శ్రీను చీూఖ× ఉస్మానియా యూనివర్సిటీ ప్రెసిడెంట్



ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేర్లింగంపల్లి నియోజవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నగారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు అలాగే నూతన కమిటీల నియామకం కోసం చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ నడిమింటి కృష్ణ గారు, డివిజన్ ప్రెసిడెంట్, కంటెస్టెడ్ కార్పొరేటర్ భాష పాక యాదగిరి గారు, వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, కంటెస్టెడ్ కార్పొరేటర్ మదారి శ్రీనివాస్ గారు, వీవీజ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ గారు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తృణప్రాయమైన తృణమూల్



**పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం పొందిన తరువాత కేవలం 27 రోజుల్లోనే ఆ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. దాదాపు 60 మందికిపైగా ఎంఎల్ఎలు తిరుగుబాటు చేసి పార్టీని చీల్చడానికి ప్రయత్నించడంతో మమతాబెనర్జీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో టిఎంసిని ఏ విధంగా కాపాడుకోవాలో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలా లేక ఒంటరి పోరాటం చేయాలా అన్నసందిగ్ధంలో పడ్డారు. దేశరాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఓటమి బాధలో ఉన్న పార్టీని అతితక్కువ వ్యవధిలోనే అంతర్గత నాయకులు తృణమూల్‌ను 'తృణప్రాయం' చేయగలిగారు.**

మమతా బెనర్జీపై కానీ లేదా ప్రభుత్వంపై కానీ ఏనాడూ అసంతృప్తి వ్యక్తం చేయని ఇద్దరు (రితబ్రత బెనర్జీ, సందీప్ సాహా) అనూహ్యంగా టిఎంసిని చీల్చడం భారత చీలిక రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం. వ్యతిరేకిస్తూ దాదాపు 58మంది ఎంఎల్ఎలు తమకుతాము అసలైన టిఎంసిగా ప్రకటించుకున్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు, బహిష్కృత ఎంఎల్ఎ రితబ్రత బెనర్జీని కొత్త ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరుతూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. బిజెపి ప్రభుత్వానికి అసెంబ్లీలో రెండింట మూడొంతుల మెజార్టీ ఉండగా, ఈ టిఎంసి ఎంఎల్ఎల మద్దతు వల్ల వచ్చే ప్రయోజనం అంటూ ఏదీ లేదు. అయినాసరే బలమైన ప్రతిపక్షాల నుండి, ఎలాంటి ఒత్తిడి, ఇబ్బంది లేకుండా దేశంలో బహుళ పక్షాల ప్రజాస్వామ్యం ఎంతో విజయవంతంగా, సజీవంగా కొనసాగుతోందని బిజెపి ప్రచారం చేసుకునేందుకు అవకాశం కలుగుతోంది. రితబ్రత బెనర్జీ ఒకప్పుడు సిపిఎంలో ఉండేవారు. తరువాత టిఎంసిలో చేరి, తాజాగా ఆ పార్టీపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. టిఎంసిలో రితబ్రత కొత్తగా చేరినప్పటికీ, పార్టీ నాయకుల్లో ప్రఖ్యాత నాయకుడు కానప్పటికీ, ఇతర 57 మంది కొత్త ఎంఎల్ఎలను ఎలా తన చెప్పుచేతల్లో ఉంచుకోగలిగారన్నది ప్రశ్న. ఒంటెత్తు పోకడలపై పార్టీలో సీనియర్, కొత్త ఎంఎల్ఎలలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నమాట వాస్తవం. వీరిలో చాలా మంది ఇడి లేదా సిబిఐ దర్యాప్తులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి వారు కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా నిలబడకుండా, టిఎంసిలోనే బలమైన మూడవ కూటమిని ఏర్పాటు చేసి తమనుతాము రక్షించుకోవాలని భావిస్తున్నారు. ఇక లోక్‌సభలో ఉన్న 28మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపిల్లో దాదాపు 20మంది ఎంపిలు మమతా బెనర్జీ నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్‌కు మద్దతు ప్రకటించాలని చూస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నాయకత్వ శైలిపట్ల అసంతృప్తితో ఉన్న వీరు పార్లమెంట్‌లో ప్రత్యేక భాగంగా ఏర్పడాలని చూస్తున్నారు. తాజాగా అభిషేక్‌పై తృణమూల్ ఎంపి కల్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో దీదీకి 'మాతో ఉంటారా? లేక అభిషేక్ వెంట ఉంటారా?' అని అల్టిమేటమ్ జారీ చేయడం గమనార్హం. తాను మమతా దీదీ వెంటే ఉన్నానని, కానీ ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలని కల్యాణ్ బెనర్జీ వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ సీనియర్లను గౌరవించలేని అభిషేక్ వల్లనే పార్టీ నాశనమవుతోందని విమర్శించారు. తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి మరో టిఎంసి ఎంపి ప్రకాశ్ బరైక్ రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టిఎంసి ఎంపి ఈయన. దీంతో ఎగువ సభలో తృణమూల్ ఎంపిల బలం పదికి తగ్గింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం పార్టీలో చీలిక రావాలంటే కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యులు వేరే పార్టీలో విలీనం కావలసి ఉంటుంది. ఎంపిలుండగా, ఈ నిబంధనను అధిగమించడానికి కనీసం 19 మంది ఎంపిల మద్దతు అవసరం. తిరుగుబాటు వర్గం మొత్తం 20మంది ఎంపిల మద్దతు ఉందని చెబుతుండగా, దీనిపై అధికారిక స్పష్టత రావలసి ఉంది. అదెప్పుడు జరుగుతుందో చూడాలి. టిఎంసి తిరుగుబాటు ఎంపిల మద్దతు ఎన్‌డిఎ ప్రభుత్వానికి లభిస్తే చాలావరకు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని అంశాలు కలిసి వస్తాయి. గతంలో అవసరమైన మెజారిటీ లేక పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు వీగిపోయింది. ఇప్పుడు టిఎంసి చీలిపోవడం, డిఎంకెతో బిజెపి జరుపుతున్న చర్చల ఫలితంగా నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి చేజిక్కింది. లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. ఈ బిల్లు కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) సైతం నివేదికను సిద్ధం చేస్తోంది. టిఎంసి ఎంపిలు బిజెపికి మద్దతు ఇస్తే ఈ కీలక బిల్లు ఆమోదం పొందడం సులభం అవుతుంది. లోక్‌సభలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ రాజ్యాంగ సవరణ చేయడానికి ఎన్‌డిఎ పాలక వర్గానికి ఇంకా రెండింట మూడొంతుల మెజార్టీ అవసరం. టిఎంసి చీలిక ద్వారా సుమారు 20 మంది ఎంపిల మద్దతు లభిస్తే ఎన్‌డిఎ బలం 300 మార్కును దాటి కఠినమైన బిల్లులను కూడా ఆమోదించుకునే అవకాశం లభిస్తుంది. డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టే బిజెపి ప్రతిపాదనను ఇండియా కూటమి సభ్యులు సఖ్యతతో అడ్డుకోగలిగారు. కానీ ఇప్పుడు ఇండియా కూటమిలో ఆ సఖ్యత కనిపించడం లేదు.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే

## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

**భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్డ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.**

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చున్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు

## ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.





జనగామ జిల్లా పరిధిలోని నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో మాదిగ విద్యార్థులు, సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం విద్యాసంస్థలు ప్రారంభం కాబోతున్న సందర్భంలో మాదిగల్లో డ్రాప్ ఔట్స్ గుర్తించి వారిని తిరిగి విద్యాసంస్థలకు పంపాలని మాదిగ ప్రజలను కోరడం జరిగింది. జూలై 7 న ఎమ్మార్పీఎస్ 32 వ దినోత్సవ సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ చేసుకోవాలిఈ కార్యక్రమాన్ని వీ౹రాూ జిల్లా నాయకులు సుంచు చరణ్ మాదిగ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వీ౹రాూ నర్మెట్ట మండల ఇంచార్జీలు పైసా రాజశేఖర్ మాదిగ గద్దల రంజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్కారాలతో...

–బోడ సునీల్ మాదిగ
వీ౹రాూ రాష్ట్ర ఉపాధ్యక్షులు
జనగామ జిల్లా ఇంచార్జీ



జగిత్యాల పట్టణ మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్, జగిత్యాల జిల్లా డీసీసీ చైర్మన్ (ఎస్సీ డిపార్ట్మెంట్) శ్రీ దుమాల రాజ్ కుమార్ గారి జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు శ్రీ దుమాల రాజ్ కుమార్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల సంఖ్యను పెంచాలి

### పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
### పీఆర్సీ ప్రకటించాలి--హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలి
### టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ

**నల్లగొండ, జూన్ 13 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నేడు యూటీఎఫ్ భవన్‌లో టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు యూటీఎఫ్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రభుత్వ పాఠశాలల మూతపడుతున్న పరిస్థితిపై స్పందించడం లేదని విమర్శించారు. పారిశ్రామీకరణ, పట్టణీకరణ కారణంగా గ్రామీణ ప్రాంతాల నుంచి యువ దంపతులు నగరాలకు వలస వెళ్తుండటంతో పట్టణాల్లో జనాభా పెరిగిందని, అయితే ఆ పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెరగలేదని అన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, చండూరు వంటి పట్టణ ప్రాంతాల్లో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. నల్లగొండ పట్టణంలో సుమారు 44 వేల మంది విద్యార్థులు చదువుతుండగా, వారిలో కేవలం 5 వేల మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసిన విధంగానే కేశరాజుపల్లి, రామగిరి, జేబీఎస్, అక్కలాయిగూడెం పాఠశాలలను కూడా అభివృద్ధి చేస్తే పట్టణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందుకు స్థానిక మంత్రి చొరవ చూపాలని కోరారు. డిప్యూటేషన్ల అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉపాధ్యాయుల సర్దుబాటు విద్యార్థుల ప్రయోజనాల కోసం జరగాలని, వ్యక్తిగత అవసరాల కోసం కాదని అన్నారు. అశాస్త్రీయ డిప్యూటేషన్లను పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో జిల్లా పరిషత్ సమావేశాల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిన ప్రాంతాలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. అక్రమ డిప్యూటేషన్ల రద్దు కోసం టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటుందని, అవసరమైతే ప్రజలను కూడా సమీకరించి ఉద్యమం చేపడతానని హెచ్చరించారు. ఈ సమావేశంలో మరో అతిథి అయిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా షూస్‌తో కూడిన కిట్‌ను పంపిణీ చేయాలని కోరారు. నల్లగొండ జిల్లాకు మంజూరైన 124 ప్రీ-ప్రైమరీ విభాగాలకు అవసరమైన ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టులను వెంటనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, దాని విధివిధానాలను రూపొందించి తక్షణమే అమలు చేయాలని కోరారు. పీఆర్సీ నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు జూలై నెలలో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టాలని, రెగ్యులర్ ఎంఈవోలు, డిప్యూటీ డీఈవోలు, డీఈవోలను నియమించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి అల్పాహార పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి జి. నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి. అరుణ, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, భాను, ఆడిట్ కమిటీ సభ్యులు భాను ప్రకాష్, మధుసూదన్, వివిధ కమిటీల కన్వీనర్లు పగిడిపాటి నరసింహ, ప్రభాకర్, బి. సురేందర్ రెడ్డి, ఎరనాగుల సైదులు, శ్యాం కుమార్, శ్రీలత, వరలక్ష్మి, రాగి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.








# ఓటరు జాబితాల సవరణలో అప్రమత్తంగా ఉండాలి...

### ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏలదే కీలక బాధ్యత:
### మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, జూన్ 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితాలే పునాది అని, వాటి ఖచ్చితత్వం, పారదర్శకత కోసం బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు) అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లో అర్హులైన ప్రతి పౌరుని పేరు నమోదు కావడంతో పాటు, తప్పులు, లోపాలు, అనర్హుల పేర్ల తొలగింపు వంటి అంశాల్లో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని, ఓటరు జాబితాలు పకడ్బందీగా ఉండేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల నవీకరణ వంటి ప్రక్రియలు పారదర్శకంగా జరగేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని బీఎల్ఏలకు సూచించారు. ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితాల పరిశీలనలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి బూత్ పరిధిలో సమగ్రంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర స్థాయి నాయకులు, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు,







కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు అనంతరం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు బీఎల్ఏలకు దిశానిర్దేశం చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.




జై మాదిగ జై జై గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం వర్ధిల్లాలి గౌరవ పద్మశ్రీ నాయకత్వంలో , కొనసాగుతూ పద్మశ్రీ గారికి ఎంతో ప్రియమైన నమ్మకమైన బంటుగా కార్యకర్తగా కొనసాగుతున్న మన కూరపాటి సౌవులు మాదిగ గారికి యావత్ జాతీయ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని గౌరవ పద్మశ్రీ అడుగుజాడల్లో నడవాలని ... కోరుకుంటూ ఆశిస్తూ

మీ
గద్దపాటి భరత్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ కమిటీ

# ప్రజా సమస్యలపై జాతీయ ఉద్యమం

ధరల పెరుగుదల, నిరుద్యోగంపై దేశవ్యాప్త పోరాటం
ప్రజల వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించనున్న కాంగ్రెస్
మండల నుంచి జాతీయ స్థాయి వరకు ఆందోళనలు
దేశవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ఏఐసీసీ అత్యవసర సమావేశంలో నిర్ణయం











ఆరంజ్ హాస్టల్స్ అధినేత,చిన్ననాటి మిత్రుడు దుగ్గి వీరేంద్ర రెడ్డి కుమార్తె హాఫ్ శారీ శుభకార్యానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ. ఈ కార్యక్రమంలో మిత్రుడు మరియు కేపీహెచ్బి హాస్టల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,రియల్-ఎస్టేట్ వ్యాపారి తేలప్రోలు శ్రీనివాసరెడ్డి అన్న, వీరేంద్ర రెడ్డి,దుబాయి సురేంద్ర రెడ్డి, ×చీఖజ రాష్ట్ర నాయకుడు హరి ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఖూఎదీ 5వ ఫేజ్‌లో ఘనంగా నిర్వహించబడింది. చిన్నారి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి, ఆరోగ్యంగా, ఆనందంగా, విజయాలతో ముందుకు సాగాలని ఆశీర్వదించారు.

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో దండు మరియమ్మకు 25000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అందించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్య భద్రతను, ఆర్థిక భరోసాను కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షగా మారిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరంలో మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి సూచించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందుకున్న దండు మరియమ్మ కుటుంబ సభ్యులు తోటకూర వజ్రేష్ యాదవ్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులను నత్తి మైసయ్య, పడుతం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ భవిష్యత్తుకు సింగపూర్ స్థాయి ప్రణాళిక




। డీపీఆర్ ఆమోదంతో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి కీలక ముందడుగు
765 చ.కి.మీ విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి
ఐటీ, ఏఐ, గ్రీన్ ఇండస్ట్రీసు కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న నూతన నగరం
లక్షలాది ఉద్యోగాలు, పెట్టుబడులతో తెలంగాణ ।
ఆర్థిక అభివృద్ధికి ఊతం



నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన బాదినీ లక్ష్మమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

## తాళ్ళకుంటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు







తాళ్ళకుంట: కేతపల్లి మండలం ఇప్పాలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్ళకుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఉ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని, యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారుగుడివాడ: కేతపల్లి మండలం గుడివాడ గ్రామంలో నిర్వహించిన నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రభుత్వ విప్ ఉ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అనీ , యువత ప్రతిభను వెలికితీయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అనంతరం టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.







నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామ సర్పంచ్ నర్సింగ్ యల్లయ్య కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి.,నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన టిన్యూస్ రిపోర్టర్ శంకర్ కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

## కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడికి సన్మానం.

### సత్కరించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు మెరుగు మధు గారిని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్, గౌరవ సలహాదారు పాముల అశోక్ ముదిరాజ్ లు మాట్లాడుతూ, యువత సినిమాలను కేవలం వినోద సాధనంగా కాకుండా సమాజానికి మేలు చేసే అంశాలను గ్రహించే వేదికగా చూడాలని సూచించారు. సినిమాల్లో ప్రదర్శించే సానుకూల సందేశాలు, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను యువత ఆచరణలో పెట్టి సమాజ హితం కోసం కృషి చేయాలని కోరారు. అదే సమయంలో సినిమాల్లో కనిపించే ప్రతికూల పాత్రలు, హింసాత్మక ధోరణులు, చెడు అలవాట్లను అనుకరించడం వల్ల యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మంచి విషయాలను స్వీకరించి వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు బొల్ల నాగరాజు, నారగోని వెంకట్, వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం :-
కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన బత్తుల భారతమ్మ గారు ప్రమాదవశాత్తు మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



## ప్రజా సమస్యలపై జాతీయ ఉద్యమం




.ధరల పెరుగుదల, నిరుద్యోగంపై దేశవ్యాప్త పోరాటం..
.ప్రజల వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించనున్న కాంగ్రెస్..
.మండల నుంచి జాతీయ స్థాయి
వరకు ఆందోళనలు.
.దేశవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ఏఐసీసీ అత్యవసర సమావేశంలో నిర్ణయం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



ఈరోజు అనగా 13/06/2026 రోజున ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించినటువంటి తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వాస్తవ్యులు జాలిగామ వినయ్ (బబ్బులు) గారి కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి నిరంతర ప్రక్రియలో భాగంగా వారి అన్నగారి కుమారులైన జాలిగామ శోభన్ శ్రీనులకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసినటువంటి పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల రమేష్, మరియు వంశీ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ ఉద్యాన విద్యకు బాటలు వేసిన మంత్రి తుమ్మల

**....నాడు ఎన్టీఆర్ పాలనలో వ్యవసాయ కళాశాల...**

**నేడు రేవంత్ పాలనలో ఉద్యాన కళాశాల స్థాపన**

**...1989 లో ఎన్టీఆర్ పాలనలో అశ్వరావు పేట లో వ్యవసాయ కళాశాల స్థాపన**

**.....2026 లో ఉద్యాన కళాశాల స్థాపన**

**.....అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కాలేజ్ ఏ అశ్వారావుపేట..**

**....254 ఎకరాల్లో వ్యవసాయ కళాశాల ఏర్పాటు ..**

**..సీఎం ఎన్టీఆర్ కు వ్యవసాయ కళాశాల ప్రతిపాదన చేసిన నాటి మంత్రి తుమ్మల..**

**....35 ఏళ్లలో 2500 మంది అగ్రి బీ. ఎస్సీ స్టూడెంట్స్ పాస్ ఔట్..**

**.....ఈ ఏడాది మే 14 న హార్టికల్చర్ కాలేజ్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల**

**....మరియు ఉద్యాన విద్య కు అడ్డాగా మారింది**

**అశ్వారావుపేట**




ముప్పై ఆరు ఏళ్ళ క్రితం ప్రారంభమైన అగ్రికల్చర్ కాలేజ్ ప్రస్థానంలో వందల మంది అగ్రికల్చర్ బీ.ఎస్సీ స్టూడెంట్స్ పాస్ ఔట్ అయ్యారు మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలనే నాటి మంత్రి తుమ్మల ప్రతిపాదనకు నాటి సీఎం ఎన్టీఆర్ ఆమోదం తో అశ్వరావుపేట లో అగ్రికల్చర్ కాలేజ్ ఏర్పాటైంది. బ్యాచ్ కు ముప్పై మంది విద్యార్థులతో మొదలై ప్రస్తుతం 450 మంది బ్యాచ్ తో క్లాస్ రూం టూ ఫీల్డ్ విధానంలో అగ్రీ బీ.ఎస్సీ సూడెంట్స్ తయారవుతున్నారువ్యవసాయ విద్యకు మంత్రి తుమ్మల వేసిన బాటలో..జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం అగ్రి కాలేజ్ ప్రస్థానం ఇలా.......వ్యవసాయం ప్రధానంగా ఉన్న మన దేశంలో వ్యవసాయ విద్య కు ఎంతో గౌరవం గుర్తింపు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు పద్ధతులు పంటల ఉత్పత్తి పెరగాలంటే, మన ఆరోగ్యం బాగుండాలంటే వైద్యులు ఎంత అవసరమో ,పంటలు పండాలంటే చీడ పీడలు లేకుండా పైర్లు పచ్చగా ఉండాలన్నా మంచి దిగుబడులు రావాలన్నా వ్యవసాయ విద్య ప్రాధాన్యం గుర్తించారు మంత్రి తుమ్మల.ఉమ్మడి రాష్ట్రంలో 1989 లో ఎన్టీఆర్ పాలన లో నాటి ఖమ్మం జిల్లా మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ కళాశాల ఏర్పాటు ప్రతిపాదన చేసారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన అశ్వారావు పేట ప్రాంతంలో ఉద్యాన పంటలు సాగుకు అనువైన వాతావరణం ఉండటంతో పాటు ప్రభుత్వ భూములు విస్తారంగా ఉండటంతో వ్యవసాయ విద్య అభ్యసించే విద్యార్థులకు ప్రయోజనంగా ఉంటుందని , వ్యవసాయం అంటే ఎంతో మక్కువ గల తుమ్మల లాంగ్ విజన్ తో పట్టుదలతో సీఎం ఎన్టీఆర్ కు వ్యవసాయ కళాశాల ఏర్పాటు కు ఆమోదం తెలిపారు.254 ఎకరాల్లో అగ్రికల్చర్ కాలేజ్ ఏర్పాటైంది.

....30 మంది బ్యాచ్ తో మొదలై బ్యాచ్ కు 450 అగ్రీ స్టూడెంట్స్..

.....మొదటి ఏడాది అగ్రికల్చర్ కాలేజ్ లో అగ్రీ బీ.ఎస్సీ కోర్స్ లో 30 మంది విద్యార్థులు తో మొదలై ప్రస్తుతం ఒక్కో బ్యాచ్ లో 450 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంది .ప్రస్తుతం కాలేజ్ లో నాలుగు బ్యాచ్ ల విద్యార్థులు ఉన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 1964 లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో ఏర్పాటైంది.1996 లో ప్రముఖ రైతు నాయకుడు ఎన్ జీ రంగా జ్ఞానపాకార్ధం ఆయన పేరు పెట్టారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ లో వ్యవసాయ విశ్వ విద్యాలయం పేరు స్వర్గీయ ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం గా పేరు పెట్టారు.1989 లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల గా అశ్వారావుపేట లో 1989 లో ఎన్టీఆర్ పాలనలో వ్యవసాయ కళాశాల ప్రారంభం అయింది.

...హార్టికల్చర్ హబ్ అశ్వారావు పేట లో నాణ్యమైన అగ్రీ విద్య

.....ఉద్యాన పంటలకు కేరాఫ్ గా మారింది.. అశ్వరావుపేట.ఆయిల్ పామ్ కొబ్బరి కోకో వక్క జామ అరటి బొప్పాయి తోటలు పూల తోటల సాగు ఎక్కువ.వ్యవసాయ విద్య అభ్యసించే విద్యార్థులకు చుట్టు పక్కల ఉద్యాన తోటలు అందు బాటులో ఉండటం తో ప్రాక్టికల్ గా ఎంతో ప్రయోజన కరంగా మారింది.తరగతి గదిలో నేర్చుకునే పాఠాలు ప్రాక్టికల్ గా ఫీల్డ్ లో నేర్చుకుంటూ విద్యార్థులు నాణ్యమైన విద్య అభ్యసించే అవకాశం అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజ్ విద్యార్థులకు ఉందంటున్నారు ఆ కాలేజ్ విద్యార్థులు...

...వ్యవసాయ ు బాటలు వేసిన మంత్రి తుమ్మల..

.....రైతుబిడ్డ గా ఉన్న తుమ్మల వ్యవసాయం అంటే ఎంతో మక్కువ.దాంతో వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు పద్ధతులు మేలు రకం వంగడాలు చీడ పీడలు లేకుండా పచ్చని పైర్లు పెరిగి పంటలు పండి మంచి దిగుబడులు రావాలన్నా, ఆహార ఉత్పత్తులు పెరగాలంటే మనకు ఆరోగ్యం బాగోలేక పోతే డాక్టర్లు ఉన్నట్లే పంటలకు డాక్టర్లు మాదిరి వ్యవసాయ విద్య అభ్యసించే విద్యార్థులను తయారు చేయాలనే లాంగ్ విజన్ తో నాడు ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల వ్యవసాయ కళాశాల ఏర్పాటు ఆవశ్యకత పై సీఎం ఎన్టీఆర్ కు వివరించి కాలేజ్ ఏర్పాటుకు పట్టుపట్టారు...రైతులు అంటే ఎంతో మక్కువ చూపే ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల ఏర్పాటు కు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ పాలనలో 36 ఏళ్ల క్రితం ప్రస్థానం మొదలైన అగ్రికల్చర్ కాలేజ్ అభివృద్ధి లో చంద్రబాబు క్యాబినెట్ లో తరువాత కేసీఆర్ క్యాబినెట్ లో ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల నిత్యం వ్యవసాయ కళాశాల అభివృద్ధికి పాటుపడి, వేలాది మంది వ్యవసాయ విద్య పట్టభద్రులు తెలంగాణకే గర్వ కారణం గా మారేలా చేసిన మంత్రి తుమ్మల తనదైన ముద్ర వేసారని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అగ్రికల్చర్ కాలేజ్ తో అశ్వారావుపేట ఖ్యాతి పెంచారని వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు....

....రేవంత్ పాలనలో హార్టికల్చర్ కాలేజ్ సాధించిన మంత్రి తుమ్మల

.... ఎన్టీఆర్ పాలనలో అశ్వరావు పేట లో వ్యవసాయ కళాశాల స్థాపించిన మంత్రి తుమ్మల 36 ఏళ్ల తర్వాత రేవంత్ రెడ్డి పాలనలో ఈ ఏడాది మే 14 తేదీన ఉద్యాన కళాశాల ప్రారంభోత్సవం చేశారు.... వ్యవసాయ మరియు ఉద్యాన విద్యకు కేరాఫ్ గా అశ్వరావు పేట ను మంత్రి తుమ్మల మార్చారని విద్యార్థులు రైతులు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కరెంట్ వైర్ల కిందే భవన నిర్మాణం... అధికారులు సైలెంట్ ఎందుకు?

### ప్రాణాలకు ముప్పుగా మారుతున్న నిర్మాణ పనులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

మల్కాపూర్ పరిసర ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు, హైటెన్షన్ కరెంట్ వైర్ల కిందే భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఫోటోల్లో స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా కరెంట్ స్తంభాల పక్కనే పిల్లర్లు



వేస్తూ నిర్మాణం చేపడుతున్నారు. ఎర్రగా గుర్తించిన ప్రాంతంలో విద్యుత్ స్తంభానికి అత్యంత సమీపంలో నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యాలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. స్థానికులు ప్రశ్నిస్తున్నారు: ఇలాంటి ప్రమాదకర నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారు? కరెంట్ డిపార్ట్మెంట్, పంచాయతీ అధికారులు ఏం చూస్తున్నారు? భద్రతా నిబంధనలు లేకుండా పనులు కొనసాగితే బాధ్యత ఎవరిది?" నిర్మాణ ప్రాంతంలో కార్మికులు నేరుగా విద్యుత్ స్తంభాల కింద పనిచేస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల డిమాండ్లు: వెంటనే నిర్మాణ పనులను పరిశీలించాలి విద్యుత్ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి అవసరమైతే విద్యుత్ స్తంభాల మార్పిడి లేదా లైన్ షిఫ్టింగ్ చేపట్టాలి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలి ప్రజల ప్రాణాల కంటే అనుమతులే ముఖ్యమా?" అంటూ గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు వార్తలు వచ్చినా అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికుల్లో అసంతృప్తి పెరుగుతోంది. "ఏం చేసినా చర్యలు ఉండవనే ధైర్యంతోనే ఇలాంటి నిర్మాణాలు సాగుతున్నాయా?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.







నకిరేకల్ నియోజకవర్గం:-

చిట్యాల పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం కడారి లింగయ్య యాదవ్ గారి కూతురు అల్లుడు మరణించడం జరిగింది.. అనాధలైన వారి మనవడు జాల శివ చరణ్,మనవరాలు సాయిరాణి పై చదువుల నిమిత్తం కాలేజీ సీట్ ఇప్పించడం తోపాటు ఆర్థిక సహాయం అందించిన రోడ్లు భవనాలుడసినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..

## ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే నా బాధ్యత...

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మరోసారి తన మానవత్వం చాటుకున్నారు..**

తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన కట్ట ఝాన్సీ,చందు రెడ్డిలకు రూ 2. లక్షల రూపాయలను అందించారు. వీరి తల్లిదండ్రులు గతంలో చనిపోగా రెండు రోజుల క్రితం మాడుగులపల్లి మండల కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెల్లించి వెంటనే ఆ చిన్నారులకు 2 లక్షల రూపాయలను అందించారు.












నల్లగొండ రైతాంగానికి మరింత బలాన్ని చేకూర్చే దిశగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రాష్ట్ర సిట్రస్ సెమినార్-2026" ను రైతు కమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర రోడ్లు,భవనాలుడసినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ,నల్లగొండ బత్తాయి పంట వేలాది మంది రైతు కుటుంబాల జీవనాధారమని,బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొనే కష్టాలు తనకు ప్రత్యక్ష అనుభవంతో తెలుసని పేర్కొన్నారు..గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బత్తాయి రైతులకు ప్రత్యేక వేదికగా 'బత్తాయి రైతు పరస్పర సహాయ సహకార సంఘం' ఏర్పాటవడం సంతోషకరమని అన్నారు..ఆధునిక సాగు పద్ధతులు,శాస్త్రీయ సలహాలు,మార్కెటింగ్ మరియు ఎగుమతి అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.."రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది..గ్రామం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అని మంత్రి గారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ రామ్మోహన్ రెడ్డి గారు,మేయర్ శ్రీ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారు,కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు,శాస్త్రవేత్తలు,వ్యవసాయ నిపుణులు మరియు అధికారులు పాల్గొన్నారు..



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# గెలుపే నా టార్గెట్..

## నా కెప్టెన్సీ నాదే.. ఎవరి మాట నేను వినను

## ముంబై స్ట్రీట్ క్రికెట్ నుంచి చాలా నేర్చుకున్నా..

## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్




ఇండియా టీ20 టీమ్ కొత్త కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ అఫీషియల్ గా అనౌన్స్ అయ్యాడు. సెలెక్షన్ కమిటీ మీటింగ్ లో 31 ఏళ్ల అయ్యర్ ను ఈ పొజిషన్ కు ఎంపిక చేశారు. మార్చి నెలలో ఇండియాకు టీ20 వరల్డ్ కప్ అందించి సక్సెస్ ఫుల్ గా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో అయ్యర్ బాధ్యతలు తీసుకోబోతున్నాడు. ఈ కొత్త రెస్పాన్సిబిలిటీ పై శ్రేయాస్ అయ్యర్ స్పందిస్తూ, కెప్టెన్ అయ్యాను కదా అని తన పర్సనాలిటీ ని మార్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఎవరి నీడలోనో ఉండటానికి తాను ఇష్టపడనని, ముంబై లో కఠినమైన క్రికెట్ ఎన్విరాన్ మెంట్ లో పెరిగిన పాత శ్రేయాస్ లాగే ఉంటానని స్పష్టం చేశాడు. ముంబై లో పెరగడం వల్ల చిన్నప్పటి నుంచి ఛాలెంజ్ లను ఫేస్ చేయడం అలవాట అయిందని అయ్యర్ ఒక ఈవెంట్ లో గుర్తు చేసుకున్నాడు. అక్కడ క్రికెట్ క్రేజ్ చాలా ఎక్కువని, స్ట్రీట్ లో ఆడే ప్రతి చిన్న పిల్లాడు ముంబై టీమ్ కు ఆడాలని కలలు కంటాడని చెప్పాడు. అటువంటి హై కాంపిటీషన్ నుంచి రావడం వల్లే తన మైండ్ సెట్ ఎప్పుడూ గెలవడం పైనే ఉంటుందని తెలిపాడు. ప్రతి మ్యాచ్ లో గెలవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం తన అలవాటని, ఈ కంపిటీటివ్ నేచరే తనను ఈ స్టేజ్ కి తీసుకొచ్చిందని అన్నాడు. ఇప్పుడు వచ్చిన కెప్టెన్సీ ఒక గ్రేట్ ఛాలెంజ్ అని, దీన్ని లీడ్ చేయడానికి తాను రెడీగా ఉన్నానని హింట్ ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ కు కెప్టెన్సీ ఇవ్వడం పై బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యాడు. అయ్యర్ బాగా పర్ఫార్మ్ చేశాడని, ఈ కెప్టెన్సీ రోల్ కు అతడు వంద పర్సెంట్ అర్హుడని ప్రశంసించాడు. అలాగే సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్సీ నుంచి తీసేయడం అన్యాయం ఏమీ కాదని, సెలెక్టర్లు టీమ్ ఫ్యూచర్ ను దృష్టిలో ఉంచుకొని ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నారని గంగూలీ వ్యాఖ్యానించాడు. కొత్త కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ కు ఐర్లాండ్ టూర్ ఫస్ట్ అసైన్ మెంట్ కాబోతోంది.




# పాకిస్తాన్ క్రికెట్‌లో ప్రకంపనలు..

పాకిస్తాన్ టెస్టు జట్టులో కీలక మార్పులు చేసే విధంగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో పాకిస్తాన్ 0 – 2తో ఘోర ఓటమిపాలయింది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. ఈ కారణంతో టెస్టు హెడ్ కోచ్, కెప్టెన్లపై వేటు వేయాలన్న ఆలోచనలో పీసీబీ ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే సర్ఫరాజ్ అహ్మద్, షాన్ మసూద్‌ని తమ తమ బాధ్యతల నుంచి తొలగించే అవకాశం ఉంది. పాకిస్తాన్ జట్టులో ఎప్పుడూ ఏదోక ఇష్యూ నడుస్తూనే ఉంటుంది. కెప్టెన్లు, కోచ్ మార్పులో చాలా ఫాస్ట్‌గా ఉండే పీసీబీ ఇప్పుడు పాకిస్తాన్ టెస్టు టీమ్‌పై వేటు వేసేందుకు సిద్ధమైంది. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 0 – 2తో ఘోర ఓటమిపాలయింది.

# ధోనీ లేని లోటు స్పష్టంగా తెలిసింది

ఐపీఎల్ 2026 సీజన్ లో మోస్ట్ పాపులర్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కు తీవ్ర నిరాశే మిగిలింది. పాయింట్ల టేబుల్ లో ఎనిమిదో ప్లేస్ కే పరిమితమై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి తప్పుకుంది. టోర్నమెంట్ లో సంజూ శాంసన్ లాంటి ప్లేయర్స్ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో ఆశలు రేపినా, ఓవరాల్ గా 14 మ్యాచుల్లో 12 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఈ దారుణమైన ఫెయిల్యూర్ పై సీఎస్కే మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ లో సీరియస్ గా స్పందించాడు. సంజూ శాంసన్, అకీల్ హొసేన్, అన్షుల్ కాంబోజ్ ఎఫర్ట్స్ ను మెచ్చుకుంటూనే, మేనేజ్‌మెంట్ వేలం స్ట్రాటజీలను కంప్లీట్ గా మార్చాలని సూచించాడు. కోట్ల రూపాయలు పెట్టి తప్పుడు ప్లేయర్లను కొనడం వల్లే టీమ్ కాంబినేషన్ దెబ్బతిందని అశ్విన్ విశ్లేషించాడు. వేలం వ్యూహాలను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని




చెప్పాడు. ఫైనల్ చేరిన రెండు టీమ్స్ వెంకటేష్ అయ్యర్, జేసన్ హోల్డర్ లను కేవలం రూ. 7 కోట్లకే దక్కించుకుని సక్సెస్ అయ్యాయని గుర్తు చేశాడు. ఒక్కొక్కరికి రూ. 14 కోట్లు చొప్పున భారీగా ఖర్చు పెట్టే కంటే, ఇలాంటి ఇద్దరు ప్లేయర్లను తీసుకుంటే యూత్, ఎక్స్ పీరియన్స్ పర్ఫెక్ట్ గా కుదిరేదని అభిప్రాయపడ్డాడు. సీఎస్కే ప్లేయర్స్ ఒక టీమ్ లాగా కలవలేకపోయారని, వారికి సరైన రోల్ క్లారిటీ లేకపోవడం మైనస్ అయిందని స్పష్టం చేశాడు. ఇతర టీమ్స్ కు సీజన్ స్టార్ట్ అవ్వడానికి ముందే ఇంజూరీలు అయితే, సీఎస్కే కి మాత్రం మ్యాచ్ లు మొదలయ్యాక ప్లేయర్స్ గాయపడ్డారని అశ్విన్ గుర్తు చేశాడు. ఎంత ట్రై చేసినా ఆ ఇంజూరీల ప్రెజర్ నుంచి టీమ్ కోలుకోలేకపోయిందని అన్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహ న్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార కనిపించనున్నారని సమాచారం.



# కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది.



# పూరీ మార్క్...స్లమ్ డాగ్ టీజర్

డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్‌డాగ్ -33 టెంపుల్ రోడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా చిత్రయూనిట్ ఈ టీజర్ వెనుక ఉన్న కష్టాన్ని, షూటింగ్ ఆసక్తికర విశేషాలను చూపిస్తూ ఒక పవర్‌ఫుల్ 'టీజర్ మేకింగ్ వీడియో'ను విడుదల చేసింది. ఈ మేకింగ్ వీడియోలో దర్శకుడు పూరి జగన్నాథ్ తనదైన మార్క్ స్టైల్‌లో సీన్లను ఎంత అద్భుతంగా డిజైన్ చేశారో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ్ సేతుపతి ఒక యాచకుడి పాత్రలో విలక్షణమైన గెటప్, విభిన్నమైన డైలాగ్ డెలివరీ, మరియు యాక్షన్ సీక్వెన్స్ కోసం పడిన శ్రమ ఈ వీడియోలో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం సమాజంలో మనం చూసే యాచకుల వెనుక ఉండే కొన్ని నిజమైన సంఘటనలు మరియు బలమైన ఎమోషన్స్ ఆధారంగా తెరకెక్కుతోందని పూరి జగన్నాథ్ వివరించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, హీరోయిన్‌గా సంయుక్త.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ రోల్‌లో కనిపించ బోతున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434